


దివ్యసూక్తులు



దివ్యసూక్తులు


శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వామి

1992

ప్రకాశకులు

శ్రీ శుకబ్రహ్మాశ్రమము

శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా.



దివ్యసూక్తులు

ప్రథమముద్రణ - 1992

ప్రతులు - ఐదు వేలు

గ్రంథప్రాప్తి స్థానం :

శ్రీ శుకబ్రహ్మాశ్రమము
శ్రీ కాళహస్తి
చిత్తూరు జిల్లా
517 640
ఫోను - 2543 & 2239

వెల : రు

Designed & Printed at Jagadish Paper Products (P) Ltd.,
Vijayawada - 10. Ph : 473509, 473725

ఓం

తొలిపలుకులు

మా = మాయ
న = లేకుండ
వ = వర్తించువాడు - అని మానవశబ్దమునకు
నిర్వచనం పలుకుదురు మహాత్ములు.

మాయను వశపరచుకొనుటకు, మాయను ఎదుర్కొనుటకు మంత్రతంత్ర యంత్రదండములు అవసరము లేదు.

మహాత్ముల అడుగుజాడలలో పయనిస్తూ, వారు బోధించిన సూక్తులు, సూత్రములు నిత్యము స్మరిస్తూ, ఆచరిస్తూ యుండు వారు ధన్యులు. అట్టి ధన్యజీవితమునకు దోహదపడుటకు మహనీయులు బోధించిన అనేక నీతిరత్నములను ఏరికూర్చిన గ్రంథమే "దివ్యసూక్తులు".

ఈ గ్రంథము ఎవరివద్ద నున్నను వారివద్ద మనస్సుకు ఒక దివ్యమైన భవ్యమైన భద్రమైన టానిక్ యున్నట్లే. ఈ "దివ్యసూక్తులు" అను టానిక్ సేవించినవారికి మనోవికాసము, నిర్మలత్వము, శాంతి కలుగగలదనుటలో సందేహము లేదు. పాఠకులు వీటిని పఠించి పరమశాంతిని పొందుదురు గాక!

ఓం

ఇట్లు,
ప్రకాశకులు

దైవ ప్రార్థన

కరుణామూర్తి యగు దేవా!

మాచిత్తము సర్వకాల సర్వావస్థలయుందును మీ పాదారవిందములందు లగ్నమై అచంచలమైన భక్తితో కూడియుండునట్లు అనుగ్రహింపుడు.

పరమ దయానిధీ!

ప్రాతః కాలమున నిద్రలేచినది మొదలు మరల పరుండ వఱుకును మనోవాక్కాయములచే మా వలన ఎవరికిని అపకారము కలుగకుండునట్లును, ఇతర ప్రాణికోట్లకు ఉపకారము చేయులాగున సద్బుద్ధిని దయచేయుడు.

సచ్చిదానందమూర్తీ !

మా యంతఃకరణమునందు ఎన్నడును ఏ విధమైన దుష్టసంకల్పముగాని, విషయవాసనగాని, అజ్ఞానవృత్తిగాని జొరబడకుండునట్లు దయతో అనుగ్రహింపుడు.

వేదాంత వేద్యా! అభయ స్వరూపా!

మాయందు భక్తి జ్ఞాన వైరాగ్యబీజము లంకురించి శీఘ్రముగా ప్రవృద్ధము లగునట్లు ఆశీర్వదింపుడు. మఱియు ఈ జన్మమునందే కడతేరి మీ సాన్నిధ్యమున కేతెంచుటకు వలసిన శక్తి సామర్థ్యములను కరుణతో నొసంగుడు.

దేవా!

మీరు భక్తవత్సలురు. దీనులపాలిటి కల్పవృక్ష స్వరూపులు. మీరు తప్ప మాకింకెవరు దిక్కు? మిమ్ములను ఆశ్రయించితిమి. అసత్తునుండి సత్తునకు గొనిపొండు. తమస్సు నుండి జ్యోతిలోకి తీసుకొనిపొండు. మృత్యువు నుండి అమృతత్వము పొందింపజేయుడు. ఇదే మా వినతి. అనుగ్రహింపుడు. మీ దరి చేర్చుకొనుడు. పాహిమాం, పాహిమాం, పాహిమాం, పాహి.

ది న చ ర్య

1. ఉషఃకాలముననే నిద్ర లేవవలెను. లేవగనే దైవ ప్రార్థన చేయవలెను.
2. స్నానానంతరము జపము, పారాయణము, ధ్యానము మొదలగునవి ఆచరించవలెను.
3. అనుష్ఠానము చేయనిదే భుజింపరాదు.
4. వ్యవహారమునందు అధర్మమునకు, అవినీతికి తావొసంగరాదు.
5. ప్రియముగను, మితముగను మాట్లాడవలెను.
6. ప్రాణికోట్లకు హిత మొనర్చవలెను. అపకారము చేయరాదు.
7. కష్ట సుఖములందు సమబుద్ధి గలిగియుండవలెను.
8. సత్సాంగత్యమును అవలంబించవలెను.
9. రాత్రి పరుండుటకు ముందుగా మరల దైవప్రార్థన చేయవలెను.
10. చేసిన తప్పులకై పశ్చాత్తాపపడి ఇకమీదట వానిని చేయరాదు.
11. సాత్త్విక, మితాహారమును సేవించుచు, ఆరోగ్యసూత్రములను జాగ్రత్తగా పాటించుకొనవలెను.
12. తన నిజస్వరూపమగు ఆత్మనుగూర్చి చింతన చేయుచుండవలెను.

* * *

Oh Lord! Grant me
The body of Mohammed.
The brain of Shankara
The heart of Buddha
The purity of Joraster.

The forgiveness of Jesus Christ.
The fearlessness of Vivekananda
The divine experience of Ramathirtha and
The non-violence of Mahatama Gandhi

దేవా!
మహమ్మదు ప్రవక్త యొక్క బాహ్యాచారములు,
శంకరాచార్యుల యొక్క మేధాశక్తి,
బుద్ధుని యొక్క కరుణ,
జొరాస్టరు యొక్క పవిత్రత,
క్రీస్తు యొక్క క్షమాశీలత్వము,
వివేకానంద స్వామివారి నిర్భయత్వము,
రామతీర్థస్వామివారి ప్రగాఢ దైవానుభూతి,
గాంధీమహాత్ముని యొక్క అహింసాతత్త్వము,
నాకు అనుగ్రహింపుడు!

* * *

మృత్యుంజయ మహామంత్రము

ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనమ్।
ఉర్వారుక మివ బన్ధనా న్మృత్యో ర్ముక్షీయ మాzమృతాత్ ॥

సుగంధ యుక్తులును, సమస్త జీవులను లెస్సగా పోషించువారును నగు త్రినేత్రుడైన పరమశివుని మేము ఆరాధించుచున్నాము. దోస తీగనుండి దోసకాయను వేరుచేయునట్లుగా మోక్షప్రాప్తికొఱకై ఆ పరమాత్మ మమ్ములను మృత్యువు నుండి విడుదల చేయునుగాక!

(ఈ మృత్యుంజయ మంత్రము ప్రాణముల నివ్వ సమర్థమైనది. రోగములు నివారించుటలో, ప్రమాదముం తొలగించుటలో దీనికి పెట్టినది పేరు. ఇది రోగములన్నింటికి వజ్రాయుధము వంటిది. ఇది మృత్యువును జయించు మంత్రము).

What have you lost that you are grieving for?
What had you ever brought with you. that you
Claim to have lost.
What you feel ever created,
that you feel is destroyed.
Whatever you have gained is from here,
and what you gave is also from here.
What is yours today,
belonged to someone else yesterday!
It may belong to soemone else tomorrow
Transition is the rule of the World.

నీవు ఏమి పోయినదని ఏడ్చుచున్నావు?
నీవు ఏమి తీసుకొనివచ్చినావు? ఏమి పోగొట్టుకున్నావు?
నీవు ఉత్పన్నము చేసినది ఏది నశించినది?
నీవు తీసుకొనినది ఇక్కడనుండియే తీసుకొనినావు,
ఇక్కడనుండియే ఇచ్చినావు
ఈ ప్రాపంచిక వస్తువులు నిన్న ఒకరివిగ ఉన్నవి,
ఈ రోజు మరియొకరివి అగుచున్నవి,
రేపు ఇంకొకరివి కాగలవు.
ఈ ప్రపంచము పరివర్తనశీలమై యున్నది.
దినదినము మారిపోవుచున్నది.

* * *

What enjoyment can there be in these little clods of earth? It is crystallised essence of infinite enjoyment that we have to seek and that is in God. Let all our passions and emotions go up unto Him.

ఈ మట్టి బొమ్మలలో ఏమి సుఖము గలదు? మనకు కావ
లసినది అనంత సుఖము. అది భగవంతుని యందే కలదు.
కాబట్టి మన ప్రయత్నము లన్నియు ఆభగవత్సాక్షాత్కారము
కొరకై వినియోగించవలెను.

* * *

No need of looking behind, March forward! We want infinite zeal, infinte courage, infinite patience and then only great things will be achieved.

వెనుక చూపు కలిగియుండరాదు. ముందుకే సాగిపోవలెను.
మనకు గొప్ప పట్టుదల, గొప్ప సహనశక్తి కావలయును.
అపుడే గొప్ప కార్యములు సాధింపబడగలవు.

* * *

The end of wisdom is Freedom.
The end of culture is Perfection.
The end of education is Character.
The end of knowledge is Love.

వివేకము యొక్క అవధి స్వాతంత్ర్యము.
శీలము యొక్క అవధి నిర్మలత్వము.
విద్య యొక్క అవధి సచ్చరిత్రము
విజ్ఞానము యొక్క అవధి ప్రేమ.

* * *

సత్యబోధ

మానవుడా! మమత వీడరా
మమత వీడి రామ నామ స్మరణ చేయురా

రామనామ స్మరణ చేసి ఆత్మసుఖము నొందరా
ఆత్మసుఖము కన్న మిన్న అన్యమేది లేదురా
నాది నీది యనెడి మూఢ తత్త్వము విడనాడరా
యెంచి చూడ జగతిలోన ఏది నీది కాదురా
మానవ ధర్మమును వీడి దానవుడవు కాకురా
మాయకు లోబడిన నీవు మానవుడవు కాదురా
ఆలుబిడ్డ లన్నదమ్ము లెవరు వెంటరారురా
వదలలేక వచ్చినా వల్లకాడు వరకెరా
ఉన్నదాని తోడ నీవు తృప్తినొంది యుండరా
తృప్తిలేని మానవుడే దుఃఖ మనుభవించురా.

* * *

గీతాదేవి పాట

1 చదువు చదువులకెల్ల - సారమైన చదువు
సత్తుచిత్తుల మొత్తమూ - శ్రీగీత చక్కనైనా రత్నమూ||

2 ఈ జన్మ వట్టిది - సాజన్మ గట్టిది
సంసార బంధాలనూ - శ్రీగీత త్రెంపగలుగును చూడరా||

3 మాయ మనసును విడిచి - మందబుద్ధిని మడచి
మాత సేవను జేయరా - శ్రీగీత మనసునందున నిలపరా||

4 అంతరాత్మయందు - ఆదిదైవము కొరకు
ఆటలాడుచున్నది - శ్రీగీత మాటలాడుచునున్నది||

5 కాలంబు చెల్లురా - కడతేరు దారికే
పరమపావన మాతరా - శ్రీగీత పథము చేబట్టరాదా||

6 భోగాలు విడిచినా - రోగాలు విడుచునూ
యోగాలు నేర్పుచుండూ - శ్రీగీత త్యాగాలు నేర్పుచుండూ||

7 గీత మాతను జేరి - గీత చదువును చదివి
ముక్తిమాతను చూడరా - శ్రీగీత భక్తిమాతను బట్టరా||

8 ఆత్మావలోకంబు - అందించు మనకెల్ల
ఆదిదైవము అదియె రా.- శ్రీగీత ఆనంద మొనగూర్చురా||

9 జ్ఞానాభివృద్ధిని - గలుగంగ జేయునూ
చిక్కులన్నియు దీర్చురా - శ్రీగీత చింత లన్నియు బాపురా||

10 కనుబొమ్మల నందు - కాంతిజూడగ గలుగు
కన్నతల్లివంటిది - శ్రీగీత కామధేనువు వంటిది||

11 ప్రాపంచ సుఖములన్ - ప్రాకులాడకు మయ్య
పరగ నున్నవి సుఖములూ - శ్రీగీత పలుకుచున్నది వినుమురా||

12 కష్టాలు వచ్చినా - నష్టాలు వచ్చినా
మదిలోన మఱువకుండూ - శ్రీగీత మనమేలు గోరుచుండూ||

|| ఓం ||

* * *

వైరాగ్య గేయము

1 చంచలం బగు జగతిలోపల శాశ్వతం బొకటేదిరా
కన్నుమూసి తెరుచులోపల కలిమి లేములు మారురా!

2 మాయ సంసారంబురా ఇది మనసు నిలకడ లేదురా !
నాది నీది యనుచు నరుడా వాదులాడబోకురా !

3 బంకమట్టి ఇల్లురా యిది భగ్గిబుగ్గియౌనురా
అలుపిల్లలు ఆస్తిపాస్తులు అంతయు యేమౌనురా !

4 రాజు రౌతు అనెడి భేదము బ్రతికిఉండేవరకురా
మట్టిమట్టి కలిసినాక యెట్టి భేదా లుండురా !

5 తత్త్వమర్మము తెలియలేకనే తప్పదారిని పోకురా
ఆత్మయెప్పుడు చావులేక అంతట వెలుగొందురా !

* * *

అనర్థం : నాది నాకు ఉండనీ, నీదికూడ నాకియ్యి-అను తలంపు.

స్వార్థం : నాది నాకు ఉండనీ, నీది నువ్వుంచుకో అను తలంపు.

పరార్థం : నీది నువ్వుంచుకో, నాది కూడ నీవే తీసుకో అను తలంపు.

పరమార్థం : నాదీ లేదు, నీది లేదు, అంతా పరబ్రహ్మం అను తలంపు.

* * *

ఆధ్యాత్మిక సాధనలు R^4

Review - విచారణ
Repentence - పశ్చాత్తాపము
Resolution - మనోనిశ్చయము
Reconciliation - సమాధానము

* * *

Live and let live.

నీవు హాయిగా బ్రతుకుము. ఇతరులు కూడా అట్లు బ్రతుకుటకు వీలు కల్పించుము.

* * *

The easiest way to make ourselves happy is to see that others are happy.

తాను సుఖము నొందుటకు సులభమైన మార్గము యితరులను సుఖపెట్టుటయే.

* * *

A worldly man is a spiritual bankrupt.

ప్రాపంచిక విషయలోలుడు పరమార్థక్షేత్రమున దివాలా తీసినవాడే యగును.

* * *

Learn to obey, the command will come by itself.

మొదట విధేయతను నేర్చుకొనుము. ఆజ్ఞాపించు అర్హత దానంతట అదియే వచ్చును.

* * *

It is only when you let go the desire that the desire fructifies.

కోరికను యెపుడు వదలివేయుదువో, అపుడే ఆ కోరిక నీకు ఫలించును.

* * *

గ్రోమోర్
GROWMORE

బయట పంటలను బాగా పండించండి!
లోన సద్గుణాలను బాగా వృద్ధిచేయండి!
నేల దున్ని కలుపు తీయండి!
బుద్ధిని మథించి పాపాలను గెంటివేయండి!
భుక్తికై అన్నివిధాల కృషి చేయండి!
ముక్తికై సర్వవిధాల పాటుపడండి!

Better to be raised than praised; mere praising is throwing down.

మనుజుని పొగడుటకంటే ఏదో విధముగా వృద్ధినొందించుట మేలు, కేవలము పొగడుట అతనిని క్రిందకు త్రోయుటయే యగును.

* * *

దేవుడు లేని గుడి
పంతులు లేని బడి
దానం చెయ్యని డబ్బు
భగవన్నామం చెప్పని నాలుక

} **నిరుపయోగం**

* * *

Fly from evil, terror and misery, they will follow you. Face them, they will flee.

చెడు, భయము, దుఃఖము-వీనిని చూచి జంకితివా అవి నీవెంటపడును. ధైర్యముతో వానిని ఎదుర్కొంటివా అవి పారిపోవును.

* * *

Idleness is hunger's mother and theft's brother.

సోమరితనము ఆకలి యొక్క తల్లి, దొంగతనము యొక్క అన్న.

* * *

What I gave I have - What I stored I lost.

నే నితరులకు యిచ్చినది నాయొద్దనే యున్నది. నేనుకూడబెట్టినది మాత్రము నా నుండి తొలగి పోయినది.

* * *

He who adjourns God-thinking to a further date is a post dated cheque with no signature.

దైవచింతనను భావికాలమునకు వాయిదా వేయువాడు ముందు తేదీ వేయుబడియున్న చేవ్రాలు లేని (బ్యాంకు) చెక్కు వంటివాడు.

* * *

చతుస్సూత్రములు

Four things a man must learn to do;
If he would make his record true;
To think without confusion clearly;
To love his fellowmen sincerely;
To act with honest motives purely;
To trust in God and heaven securely.

జీవితమును ధర్మపథమున నడుపుటకై నాలుగు సూత్రములను మనుజుడు బాగుగ ఎఱింగి యుండవలెను. అవి యేమనగా-

1. ఏమాత్రము కంగారు పడకుండా శాంతముగా నిర్మలముగ ఆలోచించుట;
2. తన తోడి మానవులను హృదయ పూర్వకముగా ప్రేమించుట;
3. పవిత్రమగు ఉద్దేశ్యమును గలిగి ఆ ప్రకారముగా ఆచరించుట;
4. దైవమందు పరిపూర్ణమగు విశ్వాసము గలిగియుండుట.

* * *

Religion is not in doctrines or in dogmas; it is being and becoming.

మతము సిద్ధాంతములలో లేదు, రాద్ధాంతములో లేదు. ఆచరణయే మతము. అనుష్ఠానమే మతము. దైవ సాక్షాత్కారమే మతము.

* * *

You cannot be a slave of the flesh and at the same time be the master of the universe.

మాంసమయ దేహమునకు, విషయ భోగములకు దాసుడవగుచు అదే సమయమున విశ్వమున కంతకును ప్రభువుగ ఎన్నటికిని నీవు కానేరవు.

* * *

Cleanliness is the way to Godliness.

శుద్ధత్వమే దైవత్వమునకు మార్గము.

[నిర్మల హృదయముచేతను, పరిశుద్ధ మనస్సు చేతను, దైవ సాక్షాత్కారము లభ్యము కాగలదు.]

* * *

Happiness cannot be purchased by gold and silver. It is not of same kind as material objects. It is a thing to be realised from within by purity and devotion.

సుఖము బంగారముచేగాని వెండిచేగాని కొనదగు వస్తువుగాదు. అది బాహ్యపదార్థము వంటిది కాదు. పవిత్రత చేతను, భగవద్భక్తి చేతను హృదయమునందే అనుభూత మొనర్చుకొనదగిన వస్తు వది.

* * *

DVINE INSURANCE COMPANY

Insure your life with God. You need not pay any premium. Give Him only your heart. You will acquire the illimitable treasure of Bliss.

నీ జీవితమును దైవముతో ఇన్సూరు చేయుము. నీవు ప్రీమియ మేదియు చెల్లించనక్కరలేదు. నీహృదయమును మాత్రము సమర్పింపుము. అత్తఱి బ్రహ్మానందరూప అపరిమిత ఐశ్వర్యము నీ పాలిట వచ్చిపడును.

* * *

Disciple - *Sir, what is the way to immortality?*

Master - *The removal of immorality is the only way to immortatlity.*

శిష్యుడు :- మాహాత్మా ! మోక్షమునకు దారి యేది?

గురువు :- అపవిత్రతను, అవినీతిని, దుర్గుణములను హృదయమునుండి తొలగించుటయే ఏకైక మార్గము.

* * *

Biggest of all things -

అన్నికంటె పెద్ద వస్తువు- ఆకాశము.

Fastest of all things -

అన్నిటికంటె త్వరగా పోవునది- మనస్సు.

Best of all things -

అన్నిటికంటె ఉత్తమమైనది- శీలము.

Easiest of all things -
అన్నిటికంటె సులభమైనది- ఇతరులకు బోధించుట.

Difficult of all things -
అన్నిటికంటె కష్టమైనది- ఆ బోధను ఆచరణలో పెట్టుట.

Greatest of all things -
అన్నిటికంటె గొప్పది- తన్ను తాను తెలిసికొనుట.

* * *

Laugh and the World laughs with you,
Weep, you have to weep alone.

నవ్వినచో ప్రపంచ మంతయు నీతోబాటు నవ్వును.
ఏడ్చినచో నీవొక్కడవే ఏడ్వవలసి వచ్చును.

* * *

దివ్య రథము

Body is the chariot — శరీరమే రథము.
Soul is the rider — ఆత్మయే రథికుడు.
Intellect is the charioteer — బుద్ధియే సారథి.
Organs are the horses — ఇంద్రియములే గుఱ్ఱములు.
Mind is the rein — మనస్సే కళ్ళెము.

* * *

Sow an action reap a tendency.
Sow a tendency reap a habit.
Sow a habit reap a character.
Sow a character reap a destiny.
So destiny is in your own hands.

ఒక కార్యము చేసినచో దానిచే సంస్కార మేర్పడును. సంస్కారము చే అలవాటు బలపడును. అలవాటుచే చరిత్ర ఏర్పడును. చరిత్రచే గమ్యము నిర్ణయింపబడును. కాబట్టి నీగమ్యమునకు నీవే కారకుడవు.

* * *

Truth, purity and unselfishment wherever these are present, there is no power below or above the sun-to crush the possessor thereof. Equipped with these one individual is able to face the whole universe in opposition.

సత్యము, పవిత్రత, నిస్స్వార్థత - అను ఈ సుగుణములు కలవానిని అణగద్రొక్కగల సామర్థ్యము మల్లోకములెందెవనికి లేదు. జగత్తంతయు ఎదురు తిరిగి నిలిచినను యీ సుగుణములు కలవాడు ఒంటరిగా వారినందరిని యెదిర్చి నిలువగలుగును.

* * *

If you increase your desires in Artihmetical progression, your miseries will be increased by Geometrical Progression.

నీ కోరికలను ఎంతెంత అధిక మొనర్చుచుందువో నీ దుఃఖములున్ను రెట్టింపు పెరిగిపోవుచునే యుండును.

* * *

ESSENCE OF ALL RELIGIONS

(Swamy Vivekananda)

Each soul is potentially Divine. The goal is to manifest this divine within, by controlling nature, external and internal. Do this either by work or worship or psychic control by one or more or all of these and be free. This is the whole of Religion.

సర్వమత సారము
(స్వామి వివేకానంద)

ప్రతి జీవియు శక్తిమంతమైన దివ్యమగు ఆత్మస్వరూపము. బాహ్య, అభ్యంతర ప్రకృతులను వశపర్చుకొని అట్టి దివ్యత్వమును వ్యక్త పఱచుటయే జీవుని లక్ష్యము. ఇట్టి లక్ష్యమును కర్మచేగాని, లేక ఉపాసనచే గాని లేక మనోనిగ్రహముచే గాని, లేక తత్త్వజ్ఞానము చేగాని, వీనిలో ఒకదానిచేగాని, కొన్నిటిచేగాని లేక అన్నింటిచేగాని సాధించి విముక్తుడవు కమ్ము. సమస్త మతముల యొక్క సారాంశ మిదియే.

* * *

THE EXCELLANCE OF GITA
(*Mahatma Gandhi*)

"When doubts haunt me; when disappointments stare me in the face I turn to Bhagavadgita and find a verse to comfort me and I immediately begin to smile in the midst of overwhelming sorrow. My life has been full of external tragedies and they had not left any effect on me, I owe it to the teachings of Bhagavadgita."

గీతా మహిమ
(మహాత్మా గాంధీ)

"సంశయములు నన్నావరించినపుడు, నిరాశా నిరుత్సాహములు జనించినపుడు నేను భగవద్గీతను తెఱచి చూచుదును. అందు ఏదోయొక శ్లోకము నన్నూరడించును. తత్ఫలితముగ మహావిపత్కర పరిస్థితియందు గూడ నా ముఖముపై చిరునవ్వు తాండవించును. నా జీవితములో అనేక ఘోరసంకటములను నేను అనుభవించ వలసి వచ్చినను అవి యెవ్వియు నా మనంబున లవలేశమైనను అశాంతి కలుగజేయజాలకపోవుట గీతా ప్రబోధము యొక్క సత్ఫలితమే యగును."

* * *

Where there is friendship, Enlarge it.
Where there is enmity, Remove it.
Where there is impurity, Drive it off.
Where there is divinity, Accept it.

ఎచట మైత్రి యుండునో దానిని వృద్ధిచేయుము.
ఎచట విరోధముండునో దానిని తొలగించుము.
ఎచట అపవిత్రత యుండునో దానిని తరిమివేయుము.
ఎచట దైవత్వముండునో దానిని స్వీకరించుము.

* * *

One God	*- Atman*	ఒకే దేవుడు	- ఆత్మ
One Race	*- Human Race*	ఒకే జాతి	- మానవజాతి
One Religion	*- Religion of Truth*	ఒకే మతము	- సత్యమతము

* * *

WATCH

W = Word - Watch your words.
A = Actions - Watch your Actions.
T = Thought - Watch your Thoughts.
C = Character - Watch your Character.
H = Heart - Watch your Heart.

నీవు ఏమి మాట్లాడెదవో జాగ్రత్తగ కనిపెట్టుచుండుము.
నీవు ఏమి చేసెదవో జాగ్రత్తగ కనిపెట్టుచుండుము.
నీవు ఏమి ఆలోచించెదవో జాగ్రతగ పరీక్షించుము.
నీ శీల మెట్లున్నదో జాగ్రత్తగ కనిపెట్టుచుండుము.
నీ హృదయమెట్లున్నదో జాగ్రతగ పరీక్షించుము.

* * *

Do all the good you can
In all the ways you can
In all the places you can
At all the times you can
To all the people you can
By all the means you can
As long as ever you can

మంచి ఎంత చేయగలవో అంతచేయుము.
ఎన్నివిధముల చేయగలవో అన్నివిధముల చేయుము.
ఎన్నిచోట్ల చేయగలవో అన్నిచోట్ల చేయుము.
ఎన్నిసార్లు చేయగలవో అన్నిసార్లు చేయుము.
ఎంతమందికి చేయగలవో అంతమందికి చేయుము.
ఎన్నిమార్గముల ద్వారా చేయగలవో చేయుము.
ఎంతకాలము చేయగలవో అంతకాలము చేయుము.

* * *

UNITY IN DIVERSITY

Find out this behind the many,
Bodies are many - *Self* is one ;
Stars are many - Sky is one ;
Nations are many - World is one ;
Religions are many - Truth is one ;
Beings are many - Breath is one ;
Then life shall enjoy peaceful Harmony.

అనేకమందు ఏకత్వము

శరీరములు అనేకము - ఆత్మ ఒకటే
నక్షత్రములు అనేకము - ఆకాశము ఒకటే
దేశములు అనేకము - భూమి ఒకటే
మతములు అనేకము - ప్రాణము ఒకటే
ప్రాణులు అనేకము - ప్రాణము ఒకటే.

ఈ ప్రకారముగ అనేకమందు ఏకత్వమును వీక్షింపుము. అపుడే జీవితమున శాంతి సుఖములు లభించును.

* * *

Start the day with God
End the day with God
Fill the day with God
This is the way to God.

నిద్రలేవగనే దైవప్రార్థన చేయుము.
పరుండుటకు ముందుగా దైవప్రార్థనచేయుము.
దైవభావముతో రోజంతయు గడుపుము.
దేవుని పొందుటకిదియే చక్కని మార్గము.

* * *

P³ - Purity, Patience, Perseverance.

పవిత్రత, సహనము, పట్టుదల - జీవిత ప్రధాన సూత్రములు

* * *

Look up - Aim high

ఊర్ధ్వదృష్టి - ఉన్నత లక్ష్యము కలిగియుండుము

* * *

Start Early - Drive Slowly - Reach Safely

దైవ సాధన త్వరగా ప్రారంభించుము
శాంతముగా సాధన చేయుము
సురక్షితముగా గమ్యస్థానము (పరమాత్మను) చేరుము

* * *

A B C of Life

A - Always - ఎల్లప్పుడు
B - Be - ఉండుము
C - Careful - జాగ్రత్తగ
Always be careful

"ఎల్లప్పుడు జాగ్రత్తగ నుండుము"
(జీవితముయొక్క ముఖ్య సూత్రము)

* * *

దేవుడనగా ఎవరు? (స్వామి వివేకానంద)

WHO IS GOD

The whole universe is a mass of change. But there is one who never changes and that is God.

From whom all beings are projected in whom all return, that is GOD.

The embodiment of freedom, the master of nature is what we call God.

విశ్వమంతయు పరిణామశీలమైయున్నది. కాని ఎన్నడును ఏమాత్రమును పరిణామము నొందని వాడొకడు కలడు. అతడే దేవుడు.

ఎవనినుండి సమస్త భూతకోట్లు ఆవిర్భవించుచున్నవో, తుద కెవనియం దవి లయ మొందుచున్నవో అతడే దేవుడు.

పరిపూర్ణ స్వతంత్రత కలవాడును, ప్రకృతికి అధిపతియునైన మహాశక్తి మంతునే మనము దేవు డనుచున్నాము.

* * *

త త్వ సా ర ము

పుణ్యముచే సుఖము
పాపముచే దుఃఖము
జ్ఞానముచే మోక్షము

కలుగునను దైవశాసనమును(*Divine Law*) బాగుగ గుర్తెఱిగి పాపకార్యములను వదలివైచి పుణ్యమును లెస్సగ సంపాదించవలెను. పుణ్యముచే జ్ఞానము లభించును. జ్ఞానముచే మోక్షము సిద్ధించును.

* * *

Universal Government
విశ్వ ప్రభుత్వము

President	- అధ్యక్షుడు	- పరమాత్మ
Prime Minister	- ప్రధాని	- ఈశ్వరుడు
Planning Minister	- ప్లానింగ్ మంత్రి	- బ్రహ్మ
Home Minister	- దేశీయాంగ మంత్రి	- ఇంద్రుడు

Finance Minister	ఆర్థికమంత్రి	కుబేరుడు
Food Minister	ఆహారశాఖామంత్రి	వరుణుడు
Law Minister	న్యాయశాఖామంత్రి	యముడు
Health Minister	ఆరోగ్యశాఖా మంత్రి	వాయుదేవుడు
Educational Minister	విద్యాశాఖా మంత్రి	సరస్వతి
Radio & Broad Casting Minister	'రేడియో, సమాచారశాఖా మంత్రి	నారదుడు

* * *

Where there is FAITH there is devotion.
Where there is DEVOTION there is purity.
Where there is PURITY there is God.
Where there is GOD there is bliss.

విశ్వాసమున్నచోట భక్తి యుండును.
భక్తియున్నచోట పవిత్రత యుండును.
పవిత్రత యున్నచోట దేవుడుండును.
దేవుడున్నచోట పరమానందముండును.

* * *

సుఖమును కోరుదువా - శాంతిని బడయుము.
శాంతిని కోరుదువా - ఆత్మచింతన చేయుము.
ఆత్మచింతన కోరుదువా - నిర్మలబుద్ధి కలగియుండుము.
నిర్మలబుద్ధిని కోరుదువా - ఇంద్రియ నిగ్రహమును చేపట్టుము.

* * *

The World is your home
To do good is your religion.

ప్రపంచమే నీ యిల్లు
ఇతరులకు మేలుచేయుటయే నీ మతము.

* * *

The aim of all religions is the attempt to remove the false 'I' so that the real 'I' the Lord will reign.

జీవునిలో అసత్యమగు అహంకారము తొలగినపుడు సత్యమగు దైవము శేషించును. ఇక్కార్యమును సాధించుటయే సమస్త మతములయొక్క ఆశయము.

* * *

Leaving off immorality is the way to immortality.

అవినీతిని పోగొట్టుకొనుటయే దేవుని చేరుటకు మార్గము.

* * *

మోక్ష కళ్యాణము

వరుడు	పరమాత్మ
వధువు	జీవుడు
పురోహితుడు	సద్గురువు
తాళి బొట్టు	దైవ చింతన
ఫలితము	జీవబ్రహ్మైక్యము

* * *

Know theyself.

నీ యథార్థ స్వరూపమగు ఆత్మను తెలిసికొనుము.

* * *

D^6

Dedication	ఆత్మార్పణము
Devotion	భక్తి
Discipline	క్రమశిక్షణ

Discrimination - విచారణ
Dispassion - వైరాగ్యము
Determination - పట్టుదల
- సాధకునకు ఇవి అత్యావశ్యకములు.

* * *

కోపము 4 రకాలు

1. ఉత్తముని కోపము - క్షణకాలము (నీటిపై వ్రాతవలె)
2. మధ్యముని కోపము - కొన్ని గంటలు (ఇసుకపై వ్రాతవలె)
3. అధముని కోపము 24 గంటలు (పలకపై వ్రాతవలె)
4. అధమాధముని కోపము - మరణము వరకు (శిలపై చెక్కిన వ్రాతవలె)

నీతి : (కోపమును పారద్రోలుటకు ప్రయత్నించవలెను)

* * *

1. అన్నిటికన్న బరువు - మనస్సులోని దుర్గుణాలు
2. అన్నిటికన్నా తేలిక - నిస్సంకల్ప మనస్సు
   ముహూర్తంలేని మృత్యువు

* * *

ఆకులు రాలుటకు - ఒక ఋతువు ఉంటుంది.

పూవులు వాడిపోవుటకు
సూర్యుడు అస్తమించుటకు
నక్షత్రాలు మరుగుపడుటకు
} ఒక సమయముంది.

మృత్యువా! నీ రాక సమయమేదియో తెలియకున్నది. కావున మృత్యువు రాకముందే మృత్యుంజయుమగు అమరత్వమును పొందుటకు ప్రయత్నించువారు ధన్యులు.

* * *

శిష్యుడు: గురువుగారూ! మోక్షానికి చక్కటి ఉపాయం చెప్తారా?

గురువు: ఒకదానిని ఖైదు చెయ్యి - మరొక దానిని విడుదల చెయ్యి.

శిష్యుడు: అవేమిటో సెలవిస్తారా?

గురువు: నీ ఇంద్రియాలను ఖైదు చెయ్యి - నీ సంపదను విడుదల చెయ్యి.

* * *

Reserve unto yourself the power of detaching yourslelf from everything.

దేనియందు తగుల్కొనక నిస్సంగముగ వ్యవహరించుట అలవాటు చేసికొనవలెను.

* * *

Mind unemployed is mind unenjoyed.

సోమరి మనస్సుకు సుఖము లేదు.

* * *

Live in God, - Make others live in God.

దేవునియందు వసింపుము.
ఇతరులనుగూడ అట్లు వసించునట్లు చేయుము.

* * *

రోడ్డు స్థిరం - బండి అస్థిరం.
తెరగుడ్డ స్థిరం - బొమ్మ అస్థిరం.
నీవు స్థిరం - నీ దేహం అస్థిరం.
పుణ్యం చేసకొన్నవారికి గౌరవము లభిస్తుంది.
పాపం చేసికొన్నవారికి రౌరవము లభిస్తుంది.

* * *

Censure and praise are mere vibrations of the air.

నిందగాని, స్తుతిగాని వాయువుయొక్క తరంగములు మాత్రమే యని తెలిసికొనుము. (వానిచే ప్రభావితుడవు కాకుము.)

* * *

An idle man's brain is the workshop of the devil.

సోమరియొక్క మెదడు దయ్యముయొక్క కర్మాగారము.

* * *

Politics without priciples
Wealth without charity
Knowledge without character
Science without humanity
Work without sacrifice
} are useless !

సిద్ధాంతములు లేని రాజకీయములు
దానధర్మములు లేని డబ్బు
సద్గుణములు లేని విద్య
మానవత్వము లేని విజ్ఞానము
త్యాగము లేని కర్మ
} వ్యర్థములు!

* * *

Until there is the thirst one cannot get religion.

దైవము కొఱకు పరితపించకుండ యెవరును దైవమును పొందలేరు.

* * *

Acts speak louder than words.

మాటల కంటె చేష్టలు బిగ్గరగా మాట్లాడగలవు.

* * *

No perfection is going to be attained, one is already perfect.

మోక్షమును క్రొత్తగా పొందుట కాదు. మానవుడు మోక్ష స్వరూపుడే అయియున్నాడు.

* * *

If you tell me what you eat, I will tell you who you are.

నీవు ఏమి తినెదవో చెప్పినచో, నీవు ఎవరివో నేను చెప్పెదను.

* * *

శాంతి సంపదలో లేదు- సంతృప్తిలో ఉన్నది.
తన తప్పును ఇతరుల మంచిని వెతకువాడు- ఉత్తముడు.

* * *

Ignorance of one's own nature is the cause of fear.

ఆత్మస్వరూపమును మఱచుటయే భయమునకు కారణము.

* * *

Faith in oneself and faith in God - This is the secret of greatness.

తనయందును, దైవమందును విశ్వాసము కలిగియుండుటయే జీవుని ఔన్నత్యమునకు హేతువైయున్నది.

* * *

మోక్ష మెచట గలదు?
ఆకాశమునందా? పాతాళమునందా? భూమిపైనా? నిర్మలమైన మనస్సే మోక్షము.

* * *

Keep your heart as deep as the ocean and as broad as the skies.

నీ హృదయమును సముద్రము వలె గంభీరముగను, ఆకాశము వలె విశాలముగను ఉంచుకొనుము.

* * *

Character is 3/4 religion.

శీలము ముప్పాతిక మతము.

* * *

Look before you leep.

ఒక పని చేయుటకు ముందుగా బాగుగ ఆలోచించుము.

* * *

"నేను ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను. వినుడు." భగవంతుని భజనలోను, సజ్జనుల సాంగత్యములోను తప్ప నిజమైన సుఖము ముల్లోకములం దెచటను లేదు. - (కబీరు)

* * *

నామము చెప్పని నోరు
ధ్యానము చేయని మనస్సు
జ్ఞానము లేని బ్రతుకు
} నిరుపయోగములు.

* * *

Do as you would be done by.

నీకు ఇతరులు ఏమి చేయవలెనని అభిలషింతువో, దానిని ఇతరులకు చేయుము.

* * *

Heart is the permanent abode of God.

హృదయమే దేవుని ప్రధాన నిలయము.

* * *

దేవుని కొరకు పరితపించుట - యోగము
భోగములకొరకు పరితపించుట - రోగము

* * *

అప్రయత్నముగనే వచ్చునది - మరణము
ప్రయత్నముతో వచ్చునది - మోక్షము

* * *

Purity (పవిత్రత) నుండి, Untiy (ఏకత్వము) నుండి Divinity (దైవత్వము) లభించును.

* * *

శాంతముచే - కోపమును
సౌజన్యముచే - దౌర్జన్యమును
దానముచే - లోభబుద్ధిని
సత్యముచే - అసత్యమును
} జయించవలెను.

* * *

మనస్సును - వశపరచుకొనినచో కోరికలు అదుపులోనికి వచ్చును.
కోరికలు - అదుపులోనికి వచ్చినచో మనశ్శాంతి చేకూరును.

* * *

ఆశవలన - వినాశము
భోగము వలన - రోగము
యోగమువలన - మోక్షము కలుగుచున్నవి.

* * *

Money comes and goes but Morality comes and grows.

డబ్బు వచ్చును పోవును. కాని నీతి వచ్చును వర్ధిల్లును.

* * *

Feel for the miserable and look up for help, it shall come.

ఆర్తులకు సహాయమొనర్పదలంచుడు. సహాయము వచ్చితీరును.

* * *

విశ్వాసపాత్రుడగు స్నేహితుడు జీవితమునకు ఔషధము వంటి వాడు.

* * *

నిదానముగ ఆలోచించి మాట ఇవ్వుము. ఇచ్చినమాటను పాటించు కొనుము.

* * *

విశ్వాసమును పోగొట్టుకొనుట అన్ని నష్టములలోను గొప్ప నష్టము.

* * *

శీలము శౌర్యము చురుకుతనము పాండిత్యము స్నేహశీలత్వము	} అను ఈ ఐదున్ను దొంగలపాలు కాని అక్షయునిధులు.

* * *

నాస్తికుడు- God is nowhere - దేవుడు ఎక్కడను లేడు.
ఆస్తికుడు - God is now here - దేవుడు ఇప్పుడు ఇక్కడే ఉన్నాడు.

* * *

So long as you are pure and God's servant not a hair of your head will be touched.

నీవు పవిత్రుడవుగను, భగవంతుని సేవకుడవుగను ఉన్నంతవరకు నీ శిరస్సుపైగల ఒక్క రోమమును కూడ ఎవరును స్పృశింపజాలరు.

* * *

జన్మచే కర్మ కర్మచే ఫలము ఫలముచే భోగము భోగముచే వాసన వాసనచే జన్మ	} ఇది ఒక మహాసుడిగుండము.

ఆత్మజ్ఞానముచే కర్మను భస్మమొనర్చి జన్మరాహిత్యం పొందటమే ఈ సుడిగుండం నుంచి తప్పించుకొనే ఏకైక ఉపాయం.

* * *

పరమేశ్వరా !

కాటుక కొండంత - సిరాపొడిని
సముద్రము - అను సిరాబుడ్డిలో కలిపి
కల్పవృక్షపు కొమ్మ - అను కలముతో
భూమి - అను కాగితముపై ,
సరస్వతి దేవి - అను లేఖకురాలు
నిరంతరం వ్రాయుచుండినను మీ గుణగణములకు అంతము ఉండదు.

* * *

ప్రాపంచిక ధనము

1) పడకను ఇవ్వగలదే కాని నిద్రాసుఖమును
2) పుస్తకములను ఇవ్వగలదేకాని వివేకమును
3) ఆభరణములను ఇవ్వగలదేగాని సౌందర్యమును
4) భోగములను ఇవ్వగలదేగాని తృప్తిని
5) ఇల్లును ఇవ్వగలదేగాని శాంతిని
6) అన్నమును ఇవ్వగలదేగాని పూర్ణారోగ్యమును ఇవ్వలేదు.

* * *

కాని అధ్యాత్మిక ధనము

1) నిద్రాసుఖమును మించిన ఆత్మసుఖమును ఇవ్వగలదు.
2) వివేకజ్ఞానమును అభివృద్ధి నొందించగలదు
3) మహత్తర ఆత్మసౌందర్యమును ప్రసాదించగలదు.
4) పరమతృప్తిని కలుగ చేయును.
5) శాశ్వతమగు శాంతిని చేకూర్చగలదు.
6) శారీరక మానసిక ఆరోగ్యములను లెస్సగా కలుగచేయగలదు.

కనుక జనులు పరమ శ్రేయోదాయకమగు ఆధ్యాత్మిక ధనమును ప్రయత్నపూర్వకముగా సంపాదించి ధన్య లయ్యెదరు గాక!

* * *

ఇచ్చము

యోగులకు - ధ్యానము
త్యాగులకు - దానము
భక్తులకు - గానము
భోగులకు - పానము
రోగులకు - వైద్యము

* * *

He whose heart bleeds for the poor is a Mahatma.

ఎవని హృదయము బీదవారి కొరకై పరితపించునో, అతడే మహాత్ముడు.

* * *

కోరుదురు

ఈగలు - పుండును
రాజులు - ధనమును
నీచులు - కలహమును
సాధుసత్పురుషులు - శాంతిని

* * *

జన్మాంతర సంస్కారము
అగ్ని
అప్పు
రోగము
ద్వేషము
రాగము
శత్రుత్వము
విషము

అనునవి కొంచెము మిగిలియున్నను బాధించును. కావున వాటిని సమూలముగ నిశ్శేషముగా పెకలించివేయువలెను.

* * *

బంధువర్గము

సత్యము	- తల్లి	జ్ఞానము	- తండ్రి
ధర్మము	- సోదరుడు	దయ	- మిత్రుడు
శాంతి	- భార్య	సహనము	- కుమారుడు

* * *

ద్రవ్యముతో

ఆరామము కొనగలము
కాని రాముని కొనలేము.
పడక కొనగలము
కాని నిద్రకొనలేము.
ఔషధము కొనగలము
కాని ఆయుస్సును కొనలేము.
భోగ్యవస్తువులను కొనగలము
కాని పరమార్థ సుఖమును కొనలేము.
పుస్తకమును కొనగలము
కాని విజ్ఞానమును కొనలేము.
వైద్యుని కొనగలము
కాని ఆరోగ్యమును కొనలేము.
గురువును కొనగలము
కాని సద్గురువును కొనలేము.
కంటి అద్దమును కొనగలము
కాని చూపును కొనలేము.
మానవుని కొనగలము
కాని మాతృత్వమును కొనలేము.
ఏదైనా కొనగలము
కాని దైవమును మాత్రము కొనలేము.

* * *

ఆ దైవము (ఆత్మ) నీ యందే కలదు. జపతపో ధ్యాన విచారణాది సాధనచే ఆత్మసాక్షాత్కారమును బడసి పరమానంద మనుభవించుము.

* * *

The first step in getting the strength is to believe that 'I am the Atman'.

'నేను ఆత్మను అని తలంచుటయే బలము కలుగుటకు మొదటి మార్గము.

* * *

Arise, Awake, Stop not till the goal is reached.

లెమ్ము! మేలుకొనుము! గమ్యస్థానమగు దైవమును చేరువరకు ఆగకుము.

* * *

Man requires none else to make him happy for he is happiness himslef.

మనుజుని సుఖపెట్టుటకు ఇతరవస్తువు లేవియు అవసరము లేదు. ఏలయనగ అతడు కేవలము సుఖస్వరూపుడే (ఆత్మయే) అయియున్నాడు.

* * *

A kind heart is the abode of God.

దయగల హృదయమే భగవన్నిలయము.

* * *

అసలు తక్కువ చేసి - ఆర్భాటము ఎక్కువ చేయరాదు.

* * *

గుణమును గుర్తించు - కులమును విస్మరించు.

అజాగ్రత కొంచెమైనను - కీడు అధికము.

* * *

దురాశ దుష్ఫలితముల - నిచ్చును.

అత్యాశ - అధోగతికి చేర్చును.

* * *

చిరిగిన వస్త్రమును సరిచేయవచ్చును.

విరిగిన మనస్సును సరిచేయుట కష్టము.

* * *

అపకారము చేయకుండుట ఒక విధముగా ఉపకారము చేసి నట్లే.

* * *

అడిగితే వచ్చేది - కొంత, అడుగకనే వచ్చేది అంతా.

* * *

మతములు వేరు - మార్గము ఒక్కటే.

* * *

కోరికలు లేనివాడు - కోటీశ్వరుడు.

* * *

ఆవేశముతో - ఆలోచించవద్దు.

* * *

సృష్టిని మార్చలేవు - దృష్టిని మార్చుకో.

* * *

అన్నింటికంటె విలువైనది - మౌనము.

మౌనము ద్వారా మహాకార్యాలు - రూపు దాల్చగలవు.

* * *

నీవు ఏకాకిగా వున్నప్పుడు
నీవు నిరాశ చెందినప్పుడు
నీవు అశాంతికి గురయినప్పుడు
నీవు సమస్యలతో సతమత మవుతున్నప్పుడు
నీవు మానసికంగా నీరసించినప్పుడు
నీవు దుఃఖసాగరములో మునిగినప్పుడు

ఎట్టి పరిస్థితులలో నైనను నీ పుణ్యం నిన్ను రక్షించును.

* * *

కారములలో కెల్ల కారం - అహంకారం
అహంకారమే - అధోగతికి మూలం
అపకారం, అహంకారం - అనర్థములకు మూలం

* * *

సదాచారము - సత్ప్రవర్తన
సమాజమునకు సదా అవసరము.

* * *

పట్టు బట్టలకు ప్రాకులాడుటకంటె
పరప్రాణికి మేలు చేయుటకు ప్రాకులాడుట మంచిది.

* * *

సేవకునిగా ఆరితేరుము.
తదుపరి పాలకునిగా పదవి దొరుకును.

* * *

అపకారము చేయకుండుట
ఒక విధముగా ఉపకారము చేసినట్లే.
శక్తి చేత సాధించ లేనిది
యుక్తి ద్వారా సాధించవచ్చు.

* * *

అలంకారములు

చేతులకు	అలంకారము	- త్యాగము (దానము).
శిరస్సునకు	అలంకారము	- మహాత్ములకు చేయువందనము.
ముఖమునకు	అలంకారము	- సత్యవాక్కు.
హృదయమునకు	అలంకారము	- సత్ప్రవర్తన.
చెవులకు	అలంకారము	- సచ్ఛాస్త్ర శ్రవణము.
కన్నులకు	అలంకారములకు	- దైవ దర్శనము.

* * *

దుష్కృతి	- ఇతరుల వస్తువులను దోచుకొనుట
సత్కృతి	- ఇతరులకు ఇచ్చుట
మతి చెడిన	- గతి చెడును
కావున మతిని	- శుద్ధ మొనర్చు కొనవలెను.

* * *

పెక్కు సంవత్సరములనుండి ఉన్న చీకటిని కూడ దీపము వెంటనే పోగొట్టినట్లు అనేక జన్మలందలి అజ్ఞానాంధకారమును కూడ జ్ఞానము ఒక్క క్షణములో పోగొట్టును.

* * *

ఆవేశము అన్ని విధముల అనర్థము.

* * *

పూజలలో ఉత్తమ పూజ ఉపకారము.

* * *

సద్విద్యతో	సమానమైన	- నేత్రము లేదు.
సత్యముతో	సమానమైన	- తపస్సు లేదు.
దురాశతో	సమానమైన	- దుఃఖము లేదు.
త్యాగముతో	సమానమైన	- సుఖము లేదు.

* * *

నిత్య సంతోషమునకు మార్గములు

1) తేలు కుట్టినదని చింతించవద్దు,
పాము కరవనందులకు సంతోషించు.

2) పాము కరచినదని చింతించవద్దు,
ప్రాణము పోలేదని సంతోషించు.

3) ప్రాణము పోవునని చింతించుటకంటే,
పరప్రాణికి మేలు చేయలేదని చింతించు.

4) కారు లేదని చింతించవద్దు,
కాలు వున్నందుకు సంతోషించు.

5) కోట్లు లేవని చింత ఎందుకు,
కూటికి వుంది కదా అని సంతోషించు.

6) కాలిలో ముల్లు గ్రుచ్చుకొన్నదని చింతించవద్దు,
కంటిలో గ్రుచ్చుకోలేదని సంతోషించు.

7) మేడ లేదని చింతించవద్దు,
నిలువ నీడ అయినా వున్నందులకు సంతోషించు.

8) అందము కొరకు పరితపించకు,
ఆనందము కొరకు పరితపించు.

9) పదవులకొరకు ప్రాకులాడుటకంటే,
పరమాత్మ కొరకు ప్రయత్నించు.

10) శరీర సౌందర్యము లేదని బాధపడవద్దు,
మనోబలము కావాలని మనసారా ప్రార్థించు.

11) లేనిదానికి, అందనిదానికి ఆరాటపడవద్దు,
ఉన్నదానితో ఉపశాంతి పొందుము.

* * *

అహంకారమే - మాయ
నిరహంకారమే - దైవము

* * *

సంకల్పించేది - మనస్సు
నిశ్చయించేది - బుద్ధి

* * *

మొన్న లేనిది నిన్న వున్నది రేపు లేనిది	అనిత్యమయిన అశాశ్వతమయిన శరీరము.

* * *

నీతి - చెప్పవచ్చు, నీతి - వినవచ్చు,

ఆచరిస్తేకాని అర్ధముకాదు అంతరార్ధం పరమార్ధం.

* * *

మంచి చేయుటకు - సమయములేదని సాకు చెప్పకు.

ఉన్న సమయమును - వృథాచేయకుము.

* * *

సత్యాన్ని సంకెళ్ళతో బంధించు, ఆచరించు

అసత్యాన్ని అకృత్యాన్ని - అణగద్రొక్కాలి.

* * *

రాయికి........రూపంతెచ్చేవాడు........- శిల్పి
శిష్యునికి........రూపంతెచ్చేవాడు........- గురువు
భావానికి........రూపం........- భాష
శిలకు........రూపం........- శిల్పం
మనిషికి........రూపం........- శీలం

మనస్సుకు........రూపం........- మంచితనము
జాతికి........రూపం........- ధర్మం
శాస్త్రానికి........రూపం........- ధర్మం
భక్తునకు........రూపం........- దైవము
వినాశానికి........రూపం........- కక్ష
రూపంలేని........రూపం........- దైవం

* * *

శుద్ధి లేని - ఆచారము భూతదయ లేని - తపస్సు సత్యము లేని - వాక్కు సత్పురుషులులేని -రాజ్యము	వ్యర్థము.

* * *

దేవుడు ఒక్కడే

మతములు వేరు........- మార్గము ఒక్కటే
వస్త్రములు వేరు........- దూది ఒక్కటే
ఆభరణములు వేరు........- బంగార మొక్కటే
ఆవులు వేరు........- పాలు ఒక్కటే
జీవజాతులు వేరు........- జీవుడు ఒక్కడే
ప్రాణులు వేరు........- దేవుడు ఒక్కడే.

* * *

మానవశక్తికి ఆగనిది - కాలము

అట్టి కాలము వృథా చేయుట - అవివేకము.

* * *

మరువవలసినది - ఇచ్చిన దానము, వచ్చినగౌరవము.

* * *

మంచిపనులు వాయిదా వేయువాడు - మందమతి.

* * *

మహాత్ముల జీవితములు - మానవునికి ఆదర్శములు.

* * *

నిత్యము అవసరము - దానము, నిదానము.

* * *

గాలి పటమునకు - గాలి అవసరము.

ఉన్నతికి - వివేకమను గాలి అవసరము.

* * *

అవసరమైనవి - దైవభక్తి, పాపభీతి.

దండపాణి (యముని) బాధ తొలగుటకు కోదండపాణి (శ్రీరాముని) నాశ్రయించాలి.

* * *

పాల కేంద్రమునకు ప్రభువు పరమాత్మ.

లోపాల కేంద్రమునకు ప్రభువు అజ్ఞాని.

* * *

పుట్టిన తేది - పెరిగిన కొలది

చావు తేది - దగ్గరగును.

* * *

మూర్ఖుని సాంగత్యము - కత్తి కొనయందలి తేనెను నాకుటవంటిది.

తప్పను సవరించుకొనువాడు ఉత్తముడు.

తప్పను చేయనివాడు ఉత్తమోత్తముడు.

* * *

మనిషికి - నిలబడటం తేలిక, పరుగెత్తడము కష్టము.

కాని మనస్సుకు - పరుగెత్తడం తేలిక, నిలబడటం కష్టము.

* * *

చిత్తమందు అజ్ఞానమున్నచో - అది

ఎనిమిదిని ఆఱుగ చేయును.

మిత్రుని శత్రువుగ చేయును.

త్రాడును జలముగ చేయును.

ఒక చంద్రుని రెండు చంద్రులుగ చేయును.

అమృతమును విషముగ చేయును.

(కావున వివేకముచే చిత్తమందలి అజ్ఞానమును పారద్రోలి జనులు శాంతిని బడయవలెను.)

*　*　*

ప్రతీకారము వదలాలి.

ప్రత్యుపకారము పరోపకారము	చేయాలి.

పోటుపొడవటము వదలాలి.

పాటు పడటం అవలంబించాలి.

*　*　*

మంచి పథకాలలో సిద్ధహస్తులు కావలెను.

ఆచరణలో బద్ధకస్తులు కారాదు.

*　*　*

సత్సంకల్పము - సద్గతికి దుస్సంకల్పము - దుర్గతికి	దారితీయును.

*　*　*

మతి చెడిన - గతిచెడును.

గతిచెడిన - గమ్యము చెడును.

*　*　*

ధనికునికంటే - ధార్మికుడు ఘనుడు.

*　*　*

జ్ఞానమువలన - మిత్రులు.

వైరము వలన - శత్రవులు పెరుగుదురు.

*　*　*

నీలో వున్నది శాంతి - కోరికలే అశాంతి.

*　*　*

శరీరధారి - జీవుడు. సర్వాంతర్యామి - దేవుడు.

*　*　*

ధర్మ నేత్రము లేనివాడు అంధుడు

జ్ఞాన నేత్రము లేనివాడు మహాంధుడు.

*　*　*

ఆహారమును బట్టి మానవుని స్వభావము ఏర్పడును.

లేనిదానికి అందనిదానికి ఆరాటపడవద్దు.

ఉన్నదానితో ఉపశాంతి పొందుము.

* * *

పోయిన సమయం రాదు.

ఉన్న సమయము వృథా చేయకు

* * *

దీర్ఘ జీవితము కంటె, దివ్య జీవితము గొప్ప.

* * *

కడవెడు కబుర్లకంటె

గరిటెడు కార్యశూరత్వము మంచిది.

* * *

వక్త - ప్రవక్త

వక్త - తాను చెప్పునది చేయకపోవచ్చు; తాను చేసినది చెప్పకపోవచ్చు

ప్రవక్త - తాను చేసినదానినే చెప్పును; తాను చెప్పిన దానినే చేయును

(లోకములో వక్తలు లెక్కకు మించి కలరు. ప్రవక్తలు మాత్రము చాలా అరుదు.)

* * *

If you posses truth and goodness they will make their way by sheer gravity.

నీవు సత్యము, మంచితనము కలిగియున్నచో, వాటంతట అవియే జయమునకు లాగుకొని పోవును.

* * *

జనుల లోని క్రుళ్ళు పోవలెనే కాని జనులు క్రుళ్ళి పోగూడదు.

* * *

ఇతరులను చూచి నవ్వుటకు ముందు నిన్ను చూచి నీవు నవ్వుకో.

* * *

ప్రేమచే ద్వేషము నశించును. ఇది సనాతన ధర్మము.

* * *

శ్మశానమునకు కంచె అవసరము లేదు. ఏలయన లోపలి వారు బయటకు పోలేరు. బయటవారు లోపలికి వచ్చుటకు ఇష్టపడరు.

* * *

Help the hungry people with food,

the naked with cloth,

the poor with money, and

the fallen with spirit.

ఆకలిగొన్నవానికి అన్నమిడుము.

దిగంబరులు, అర్ధనగ్నశరీరులు అగు దీనులకు వస్త్రములను సహాయము చేయుము.

బీదవారికి ధనసహాయము గావింపుము.

అజ్ఞానులకు జ్ఞానము ప్రసాదింపుము.

* * *

Religion is the idea which is raising the brute unto man, and man unto God.

మృగప్రవృత్తి గలవానిని మానవుని గను, మానవుని దేవునిగను చేయు ప్రక్రియ మతము.

* * *

లోకములోని చీకటి అంతయు ఏకమైనను ఒక చిన్న క్రొవ్వొత్తి ముందు నిలవలేదు.

* * *

మహాత్ముల చరిత్రే ప్రపంచ చరిత్ర.

* * *

దురలవాటును ఆదిలోనే అరికట్టని యెడల అది అవసరముగ మారిపోవును.

* * *

బలము ఉండుట గొప్పకాదు. దానిని సద్వినియోగము చేయుటయే గొప్ప.

* * *

దురలవాట్లు ప్రారంభములో సాలెగూళ్ళ వలె నుండును. తదుపరి గట్టిపడి ఇనుపగొలుసుల వలె పరిణమించును.

* * *

జీవితగణితము

సంతోషములను కూడికలు కలిగియుండు. దుఃఖములను తీసివేతలుగా భావించు. మైత్రిని గుణించు. శత్రుత్వమును భాగించు.

- ఇదియే జీవితగణితము.

* * *

సత్యము - శాంతి
జ్ఞానము - దయ
ధర్మము - ఓర్పు
} **ఆప్తబంధువులు**

* * *

భగవన్నామ సంకీర్తనము. భవరోగనిర్మూలనకు దివ్యౌషధము.

* * *

అన్నీ మనమేలు కొరకే అని తలంచువానిని ఎట్టి క్లిష్టపరిస్థితి కూడ కలతపెట్టలేదు.

* * *

The Lord is the only giver. Get this cheque and it must be honoured everywhere.

ఈ ప్రపంచమున దేవుడొక్కడే ఇచ్చువాడు. వారినుండి 'చెక్'ను పొందుడు. అది ఎక్కడైనను చెల్లను.

* * *

1. సద్విద్య
2. సత్ప్రవర్తన
3. సదాచారము
4. సహనము
5. సహకారము

} **దొంగలు అపహరింపజాలని అక్షయనిధులు**

* * *

అజాగ్రత కొంచెమైనను కీడు అధికము.

* * *

వినయమును ఆయుధముగ, **అనుభవమును** కవచముగ ధరించుట విజయమునకు హేతువగును.

* * *

మౌనం వలన మనస్సుకు, శరీరానికి విశ్రాంతి లభిస్తుంది.

* * *

వేళ్ళు తొలగించక పై కొమ్మలను మాత్రము తొలగించినచో ఆ వేళ్ళు మరల చిగిర్చి వృద్ధినొందును. అట్లే లోపల దాగియున్న ఆశను, దురాశను సమూలముగ తొలగింపక యున్నచో దుఃఖము మరల కలుగుచుండును.

* * *

మోసం అనేది చాలీచాలని దుప్పటి వంటిది. ముఖం కప్పుకుందామనుకుంటే కాళ్ళు బయటకు కనపడతాయి.

* * *

ఇతరులపై ద్వేషం కలిగియుండుట వలన తన వికాసమును తానే ఆపుకొనుట యగును.

* * *

మంచి మాట
మంచి ఊహ } మనిషికి నిరంతరము సుఖాన్ని కలుగ జేస్తాయి.

* * *

తాను గౌరవింపబడుటకు ముందుగా ఇతరులను గౌరవించుట నేర్చుకోవాలి.

* * *

నీవు బీదవాడివని తలంచకు. ధనము మాత్రమే శక్తికాదు. మంచితనము, పవిత్రత - ఇవియే యథార్థమగు శక్తి.

* * *

ప్రేమపూర్వకంగ ఇచ్చే ఆజ్ఞ ఎదుటిమనిషిలో ఎట్టి వికారాన్ని కలిగించదు. ఆ మనిషిని ఉన్మత్తుణ్ణి చేస్తుంది.

* * *

ఆరోగ్యమే ఉత్తమ లాభము - సంతృప్తియే సంపద.

* * *

పక్షిలా ఎగురుటకు ప్రయత్నించుటకంటె మొదట మాన పుడుగ జీవించటం నేర్చుకోవాలి.

* * *

తెలివైన వాళ్ళు వెళ్ళ డానికి సందేహించే ప్రదేశాలకు } మూర్ఖులు పరుగులు పెడతారు.

* * *

కష్టపడి పనిచేయుట నేర్చుకోవాలి. కష్టాల వలన హృదయ పరిశుద్ధత, సహనము అలవడును.

* * *

నిజాయితీపరులు ఎవరినీ చూచి భయపడరు.

* * *

సన్మార్గుని చూచి దూషించువాడు ఆకాశము వంక చూచి పైకి ఉమ్మివేయువాడే యగును.

* * *

కోపాన్ని తగ్గించుకోవడమే ఆవేశాన్ని అదుపులో పెట్టడం.

* * *

నిశ్శబ్దం అంటే ధ్వని లేకపోవడమే కాదు - మనసుకు విశ్రాంతి కూడ.

* * *

ఆవేశమును పొందుట శక్తిని కోల్పోవుటయే.

* * *

దేవుడు విశాలహృదయుడు. నీవు మోయలేని బరువుని, దుఃఖ మును పొందినపుడు భగవంతుని శరణుపొందు. నిత్యము భక్తి ప్రపత్తులు కలిగి పూర్ణశాంతిని పొందు.

* * *

అందరినీ గౌరవించుట సజ్జనుల స్వభావం.

* * *

పరమసోమరికి కొంతకాలము తర్వాత ఏ పని చేయాలన్నా సమయము దొరకని స్థితి రావచ్చు. కావున మొదటినుం డియు కాలాన్ని సదుపయోగపరచుకోవాలి.

* * *

మధురవాక్కు కోపాన్ని చల్లబరుస్తుంది.
కఠినవాక్కు కోపాన్ని రెచ్చగొడుతుంది.

* * *

పెద్దలు, మహాత్ములు మార్గాన్ని బోధింతురు.
నడువవలసినది, సాధన చేయువలసినది మనుజుడే.

* * *

నీవు కోరిన లౌకికవస్తువు నీకు లభించకపోతే అది నీకు అంతగ అవసరము లేదన్నమాట.

* * *

సందేహాలు కలిగినపుడు సజ్జనులు వివేకబలముతో చక్కగ విచారణసలిపి సరైన నిర్ణయము గైకొంటారు.

* * *

కేవలము పుస్తకపఠన వలన బ్రహ్మజ్ఞానము లభించదు. దానితో పాటు సద్గురూపదేశము, అనుష్ఠానము, నిరం తరధ్యానసాధన అత్యవసరములై యున్నవి.

* * *

వినయమను వస్త్రమును ధరించిన మనుజుడు అందరి ప్రేమను, సహకారాన్ని, సహాయాన్ని పొందును.

* * *

సత్యవాక్కు, మధురవచనము పలుకుటకు నయాపైసా కూడా ఖర్చుకాదు.

* * *

నిత్యశాంతి లభించుటకు మనస్సును అదుపులో పెట్టుకొను టయే ఏకైకమార్గము.

* * *

దైవవిశ్వాసంతో ఆత్మవిశ్వాసంతో సత్కార్యాలు చేస్తే అసాధ్యాలు సాధ్యమౌతాయి.

* * *

అదుపులేని స్వేచ్ఛవలన సంపూర్ణశాంతి కలుగదు. ఇంద్రియముల యొక్క, మనస్సు యొక్క నిగ్రహము వల్లనే పరిపూర్ణశాంతి సౌఖ్యాలు లభిస్తాయి

* * *

ఓర్పు, మౌనం ఎయిర్ కండిషన్ వలె పనిచేసి మనిషిలో సామర్థ్యాన్ని, శక్తిని అభివృద్ధి చేస్తాయి.

* * *

ధనము, ప్రాపంచికవస్తువులు పోయినచో వాటిని తిరిగి సంపాదించవచ్చును. కాని పోయిన సమయమును తిరిగి సంపాదింపలేము.

* * *

ఇతరులను విమర్శించుటలో కాలము వృథాచేయకు. నీ శక్తి సామర్థ్యములను పెంపొందించుకొనుటకే నిరంతరము కృషి సలుపు.

* * *

నోటి మాటలు కన్న చేతలు బిగ్గరగ మాట్లాడతాయి.

* * *

అన్ని నష్టములలోను గొప్ప నష్టము - విశ్వాసాన్ని పోగొట్టుకొనుటయే.

* * *

కోరికలను పెంచుకొనక యుండుటయే ఔన్నత్యమునకు కారణము.

* * *

ఆపదలలో ఆదుకొనువాడే ఆత్మబంధువు.

* * *

బండరాతిలో నీళ్ళు ప్రవేశించవు. ఆలాగుననే కోరికలు గల కఠిన హృదయములో వేదాంతము ప్రవేశింపదు.

* * *

మనిషి యొక్క విలువ మాటలను బట్టి కాక చేతలను బట్టి ఏర్పడుతుంది.

* * *

మానవత్వాన్ని నశింపజేసేవి - ఈర్ష్య, అసూయ, ద్వేషం. మానవత్వాన్ని వృద్ధిజేసేవి - విశ్వప్రేమ, పరోపకారము, దైవభక్తి.

* * *

చిన్న చిన్న రంధ్రాలే పెద్దపెద్ద ఓడలను ముంచివేయును.
చిన్న చిన్న దోషాలే గొప్పవారికి కూడ అపకారం చేస్తాయి.

* * *

సముద్రం లోతును, నక్షత్రాల సంఖ్యను తెలుసుకొనుట కంటె అత్యంత ముఖ్యమైనది తన యొక్క నిజస్వరూపమును చక్కగ అనుభూతమొనర్చుకొనుటకు ప్రయత్నించుటయే.

* * *

జీవితం ఒక ఆటవంటిది. ఎంతకాలము ఆట ఆడావు అనేది ముఖ్యం కాదు, ఎంత సామర్థ్యం చూపావు అనునదే ముఖ్యం.

* * *

కోపం వల్ల అధికశక్తి ఖర్చువుతుంది. కనుక కోపాన్ని తొలగించుకొని శక్తిని యుక్తిగ వాడుకోవాలి.

* * *

హృదయాన్ని ప్రాపంచికజనుల కిస్తే అది భగ్నం కావచ్చు. కాని హృదయాన్ని భగవంతుని కిస్తే అది బలపడి పరిపూర్ణశాంతి సౌఖ్యాల నిస్తుంది.

* * *

మరణించిన పిదప కూడ జీవించాలంటే జీవించినంతకాలం ఉన్నతంగా, భగవద్భక్తియుతుడై జీవించాలి. మంచితనాన్ని కాలం కూడా కబళించలేదు.

* * *

కోరికలు మన జేబులోని నాణెముల వంటివి. అవి పెరిగిన కొద్దీ భారము అధికమౌతుంది.

* * *

ఇతరుల తప్పులెన్నుటకు ముందు తన తప్పులను తెలుసుకొని సవరించుకోవాలి.

* * *

సంతృప్తికి మించిన ధనాగారము
సత్యమునకు మించిన సద్గుణము
బ్రహ్మానందమును మించిన ఆనందము
ఆత్మను మించిన ఉత్తమ స్నేహితము
} **కానరావు**

* * *

మౌనం ఒక గొప్ప వస్తువు. దానిలో ఎన్నో మహావిషయాలు, కార్యాలు రూపుదిద్దుకుంటాయి.

* * *

నిద్రపట్టనివానికి - రాత్రి ఎక్కువకాలంలా అనిపిస్తుంది.

అలసినవానికి - మైలుదూరం అనంతంలా కనిపిస్తుంది.

మంచిగ జీవించటం తెలియనివానికి - జీవితం దుర్భర మనిపిస్తుంది.

* * *

భగవంతుడినే తండ్రిగ, గురువుగ, మార్గదర్శకునిగ విశ్వసించిన మనుజుడు నిశ్చింతగ జీవించును.

* * *

సహనం, ఓర్పు మొదట కొంత కష్టముగ, చేదుగ తోచినప్పటికీ, కాలక్రమమున దాని ఫలితం మధురం, అమృతమయం.

* * *

నీ మంచితనమే నీకు గొప్పఅండ.

* * *

కృతఘ్నుని స్నేహం, ప్రేమ - నీటిపై వ్రాతలాంటివి. కనపడవు, నిలబడవు.

* * *

స్వార్థపరులకు ఇతరుల నుండి వచ్చే సహాయసహకారాలు తగ్గిపోతాయి.

* * *

సమస్యలు ఒక్కొక్కసారి జీవితంలో వృద్ధిని పొందటానికి అవకాశం కలుగ జేస్తాయి.

* * *

తాళం ఎవడి సొంతమో ధనాగారమూ అతడి సొంతమే.

సాధన ఎవడు చేయునో వాడికే జ్ఞానధనం లభిస్తుంది.

* * *

ఆయుధాల కంటే కోపం మిక్కిలి ప్రమాదకరమైంది.

* * *

మానవుడు వ్రాసేటపుడు, చదువునపుడు కామాలు (,), ఫుల్ స్టాపులు (.) పెట్టటం తెలుసు కాని వెర్రి ఆలోచనలకు అవి పెట్టటం తెలీదు. అశాంతికి, దుఃఖానికి కారణం అదే.

* * *

ఇతరుల దోషాలు ఎప్పుడూ మానవుడి కళ్ళముందే యుంటాయి.

కాని తన దోషాలు మాత్రం అతడి వెనకే యుంటాయి.

* * *

కోమలహృదయం, నిర్మల చిత్తం గలవాడే నిజమైన బలశాలి.

* * *

అసూయకు మించిన రోగం
ప్రేమకు మించిన ఔషధం } **లేదు.**

* * *

స్వర్గం సజ్జనుల సాంగత్యమందు,
నరకం అజ్ఞానుల సాంగత్యమందు } **కలదు.**

* * *

అజ్ఞానమే గొప్ప దారిద్ర్యం
జ్ఞానమే గొప్ప సంపద
అహంకారమే గొప్ప విపత్తు.

* * *

ఎంతటి శక్తినైనా క్రుంగదీసేది అసత్యం.

* * *

ఇనుమును చెడగొట్టేది చిలుము.
మనస్సును జడప్రాయంగ చేసేది బద్ధకం.

* * *

జీర్ణం కాని ఆహారం,
మననం లేని చదువు } **ఒక్కటే.**

* * *

కత్తిని కౌగలించుకోవటం వంటిదే మూర్ఖునితో స్నేహం.

* * *

దయ, కరుణతో అసూయాగ్ని చల్లబడుతుంది.

* * *

అయోగ్యులు పూజింపబడుచోట
యోగ్యులు అవమానించబడుచోట } **కష్టాలు ఉత్పన్నమౌతాయి.**

* * *

గతం గురించి దుఃఖించుట
భవిష్యత్తు గురించి భయపడుట } **వర్తమానాన్ని అశాంతియుతంగా చేస్తాయి.**

* * *

సముద్రంలో పడవ ఉండవచ్చు, కాని పడవలో సముద్రజలం చేరరాదు.

అట్లే

నీవు ప్రపంచంలో ఉండవచ్చు. కాని నీలో ప్రాపంచిక వాసనలు ఉండరాదు.

* * *

తృప్తినొందించుటకు వీలులేనివి.	}	సముద్రం అగ్ని అల్లుడు ఉదరము కామం

* * *

తాను మింగేది - ఆహారము.

తనను మింగేది - మృత్యువు.

(అట్టి మృత్యువు దూరంగా వున్నప్పుడే మంచిపనులు చేయాలి)

* * *

నీవు ఇతరులకు చేసిన	ఉపకారం.	}	మరచిపో.
నీకు ఇతరులు చేసిన	అపకారం.		

* * *

మహా వైభవము లన్నియు శ్మశానముతో అంతమగును.

* * *

ఆశ్చర్యము చావబోయేవాడు చచ్చిన వాని చుట్టుచేరి ఏడ్చుట

* * *

శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములవారి పరిచయము

జన్మస్థానము	:	కృష్ణాజిల్లా మచిలీపట్టణము.
జనన తేది	:	ఆనందనామ సం||చైత్ర బహుళవిదియ సోమవారం అనూరాధా నక్షత్రం ప్రథమపాదమున ఉదయమున 8 గంటలకు సరియగు ఆంగ్లతేది 1914ఏప్రిల్ 13.
జన్మనామము	:	ఆనందమోహన్.
తల్లిదండ్రులు	:	శ్రీ తూనుగుంట్ల రామస్వామిగారు, శ్రీమతి సుశీలాదేవి గారు.
తండ్రిగారి వృత్తి	:	న్యాయవాది.
విద్యావివరములు	:	13వ ఏట - S.S.L.C పరీక్షలో ఉత్తమతరగతియందు ఉత్తీర్ణులైరి, 17 వ ఏట - మచిలీపట్టణము నోబుల్ కాలేజిలో B.A పట్టభద్రులైరి. 18 వ ఏట - శ్రీ సద్గురు మలయాళ స్వాములవారి వద్ద మంత్రోపదేశ మందిరి.
వ్యాసాశ్రమ ప్రవేశము	:	23వ ఏట(1963సం|| 17వ తేది)
తపస్సు	:	12 సం|| అపక్వాహారముతోను 1 సం|| పూర్ణమౌనముతోను సాధన చేసిరి.
సన్యాసము	:	34వ ఏట పంచాహ్నిక విధానమున శ్రీ సద్గురు మళయాళస్వాములవారు సన్యాస మిచ్చిరి. 29-6-1947 నుండి 3-7-1947.

సన్యాసనామకరణము :	శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి.
శ్రీ శుకబ్రహ్మాశ్రమ స్థాపన :	37 వ ఏట - విరోధి నామ సం॥ మాఘ శుద్ధ విదియ 20- 1-1950.
సనాతన జ్ఞానసభకు అధ్యక్ష స్థానము :	1955 వ సం॥ న శ్రీ సద్గురు మళయాళస్వాములవారిచే నియమింపబడిరి.
1 వ గీతా యజ్ఞము :	43 వ ఏట నర్సారావుపేట పట్టణమునందు (2-12-1956)
ఆశ్రమ కోత్సవము :	1962 మార్చి నెలలో జరిగినది.
ఆశ్రమ రజతోత్సవము:	1975 లో జరిగినది.
100వ గీతాయజ్ఞము :	67వ ఏట హైదరాబాదునందు (25-4-1981)

శ్రీ స్వాములవారి రచనలలో ప్రధానమైనవి-

1) గీతామకరందము (తెలుగు & ఇంగ్లీషు)
2) యోగవాసిష్ఠరత్నాకరము
3) భాగవత రత్నాకరము
4) భారత రత్నాకరము
5) రామాయణ రత్నాకరము
6) ఉపనిషద్రత్నాకరము
7) మోక్షసాధన రహస్యము
8) బ్రహ్మచర్యవిజయము
9) తత్త్వసారము & మానసబోధ

శ్రీ శుకబ్రహ్మాశ్రమము

శ్రీ కాళహస్తి
గ్రంథముల పట్టిక
1-2-1991 నుండి

		రూ-పై
1.	గీతామకరందము	70-00
2.	GITA MAKARANDA (ENGLISH)	70-00
3.	ఉపనిషద్రత్నాకరము	40-00
4.	యోగవాసిష్ఠ రత్నాకరము	60-00
5.	రామాయణ రత్నాకరము	50-00
6.	భాగవత రత్నాకరము	50-00
7.	భారత రత్నాకరము	50-00
8.	గీతోపన్యాసములు	0-00
9.	మోక్షసాధన రహస్యము	30-00
10.	పరమార్థ కథలు	30-00
11.	బ్రహ్మచర్య విజయము	30-00
12.	అధ్యాత్మ రామాయణము	18-00
13.	ఆత్మానుసంధానము	18-00
14.	బ్రహ్మానంద వైభవము	18-00
15.	శ్రీవాసిష్ఠ మహారామాయణము	18-00
16.	భజనకీర్తనలు	18-00
17.	శ్రీమలయాళ మహర్షి	5-00
18.	అమృత బిందువులు	18-00
19.	శ్రీమద్భగవద్గీత (స్థూలాక్షరి)	18-00
20.	శ్రీమద్భగవద్గీత (మూలం)	5-00
21.	వివేకానంద సింహనాదము	5-00
22.	యమలోక వార్తలు	4-00
23.	శ్రీ శ్రీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి జీవిత చరిత్ర	7-00
24.	తత్త్వసారము	3-00
25.	మానసబోధ	3-00
26.	పాండవగీత	3-00